

ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీఎస్పీ నాయకులు



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీల నాయకులు



మొయినాబాద్‌లోని నాగిరెడ్డిగూడలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో పార్టీలో చేరుతున్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు..

■ ఊరూరా గులాబీ గూటికి చేరిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ■ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి, ఎమ్మెల్యేలు

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పింఛన్, రైతు బంధు పెంపు, రూ.400లకే గ్యాస్ సిలిండర్, తదితర హామీలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పలువురు పేర్కొన్నారు.**

## తెలంగాణలో ప్రతిపక్షాలకు స్థానం లేదు

### మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 7: తెలంగాణలో ప్రతి పక్షాలకు స్థానం లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీల నుంచి దాదాపు 100 మంది బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు జాన్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మల్లారెడ్డి యువకులు పాల్గొన్నారు.

**జడ్పీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో..**

మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిరిగిరిపురం గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘానికి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు శ్రీను, రాములు, కరుణాకర్, నర్సింహ, ఆంజనేయులు పాల్గొన్నారు.



రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చెంగోల్ గ్రామ యువకులు

## రోహిత్‌రెడ్డి సమక్షంలో జోరుగా బీఆర్ఎస్‌లోకి..

తాండూరురూరల్, నవంబర్ 7 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలట్ రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తాండూరు మండలం, చెంగోల్ గ్రామ యువకులు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్వరీగౌడ్, వేణుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య ఉన్నారు.

**తట్టేపల్లి గ్రామంలో..**

పెద్దేముల్ : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో మంగళవారం చేరారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన శివాజీ యువజన సంఘం సభ్యులు పలువురు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, అంజయ్య, నారాయణగౌడ్, ఖదీర్, లక్ష్మణ్, నరేశ్‌రెడ్డి, మహమ్మద్‌శిబ్లి పాల్గొన్నారు.

## పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలి



పరిగి : కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 7 : బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతున్నది. పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయి. మంగళవారం పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ఆధ్వర్యంలో 9వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు దోమ శ్రీశైలం, బి.రాజు, బి.యశ్వంత్, కె.వంశీ, జి.శ్రీనివాస్, జి.సత్యనారాయణ, చంద్రశేఖర్, కె.శ్రీనివాస్‌లతోపాటు 25 మంది, పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఫరూక్, ఎం.డి.ఆశం, జలాల్, ఫరూక్, అయూబ్, ఆశంలతోపాటు 15 మంది, పరిగి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన వెంకటయ్య, చెన్నయ్యలతో పాటు 12 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు.

**పూడూరు** : పూడూరు మండలం ఎన్కెపల్లి గ్రామంలోని కాంగ్రెస్, టీడీపీలకు చెందిన నేతలు కె.రవి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి సమక్షంలో వార్డు మెంబర్ ఆంజనేయులు, చిట్టి, యువజన సంఘాల నాయకులు మల్లేశ్, నరేశ్, కిషోర్, నర్సింహులు, శ్యామ్, వెంకట్, కిష్టయ్య, లక్ష్మయ్య, సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన బి.ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, కె.శేఖర్, కృష్ణ, పెంటయ్య, కె.మహిపాల్‌రెడ్డి, శివయ్య, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో, కొత్తపల్లి గ్రామానికి చెందిన జి.జంగమ్మ, ఎండీ.అలీ, సాయి, నర్సింలు, మాల నర్సమ్మ, మల్లయ్య, మానుష, సునిత, సంపత్‌కుమార్, సత్యమ్మ,అనిల్‌కుమార్,ప్రవీన్ కుమార్,శ్రీకాంత్,లక్ష్మి, మల్లేశ్‌లు శంకరయ్యగౌడ్ ఆధ్వర్యంలో, పూడూరులో శ్రీకాంత్‌రెడ్డి, బి.మహేష్ కుమార్, లక్ష్మణ్, పవన్, చింటు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పరిగి పార్టీలో చేరారు. వీరితో పాటు ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు కె.అనిల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాంరెడ్డి, అజారుద్దీన్, వెంకటయ్య, టి.రాజేందర్, నవాజ్‌రెడ్డి, వెంకటేశ్, అర్చనారెడ్డి ఎస్.వేణుగోపాల్, అర్చనారెడ్డి, నాయకులు ఉన్నారు.

## పథకాలకు ఆకర్షితులై..

### ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, నవంబర్ 7 : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆనంద్ నివాసంలో బంట్వారం మండలం తొర్మామిడి గ్రామానికి చెందిన బీఎస్పీ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వివరించారు. కార్యక్రమంలో బంట్వారం మండల నాయకులు పాల్గొన్నారు.

## అందరి చూపు.. బీఆర్ఎస్ వైపు

### ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన గాంధీనగర్ మహిళలు

కొడంగల్, నవంబర్ 7: అందరి చూపు.. బీఆర్ఎస్ వైపు కొనసాగుతుందని, బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం అంతారం గ్రామ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి ఏఎంసీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతరత్రా పార్టీల కార్యకర్తలు, అదేవిధంగా పట్టణంలోని గాంధీనగర్ వీధికి చెందిన మహిళలు బస్సమ్మ, ఆశమ్మ, పద్మ, తిరుపతమ్మ, సరోజ, పద్మమ్మ, అంజమ్మ, మొగులమ్మ, అనంతమ్మ, అనసూయ, అంజమ్మ, బుచ్చమ్మ, లలితమ్మ, యాదమ్మ, కపీరమ్మ, నర్సమ్మ, ఆశమ్మ, రేణుక, ఎల్లమ్మ, కవిత, అనంతమ్మ, స్వరూప, లక్ష్మి, నిరుమల, అరుణ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో..

కొత్తూరు, నవంబర్ 7: మండల పరిధిలోని పెంజర్లలో పలు పార్టీలకు చెందిన వారు మంగళవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, నారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తయ్య, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జైపాల్, భీమయ్య, శేఖర్, బి.రాజు, సహదేవ, జంగయ్య, రాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

DISTRIBUTORS WANTED

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.